వనతాననాబ్జుఁడగు నా
తని తెఱఁగూహించి మిగులఁ దలఁకొందవంగన్. 134

చం. తెలియుదమంచు నిట్లనిరి దేవర సేనలడించి యొంటిమై
బలవదతిప్రచండమృగబంధురకాననసీమలందుఁ బే
రలుకమెయిన్ జరింపఁ బ్రియమంచు దలంచియొ మేల్దలంచు మా
వలన ననాదరంబెసఁగ వంచనసేయుటొ ధారుణీశ్వరా! 135

సీ. రింఖారఝుళంఝుళత్పృథులార్భటుల ఘోట
కము దుమికింపంగఁ గాంతుమనియు
బహువిచిత్రపతత్రిపటలిపై పెను డేగ
పోతుల నాడింపఁ జూతుమనియు
నదె పదుం డిదె మెకం బని మీర లుత్సవా
వేశోక్తులెసఁగింప విందుమనియు
నిశితాసి తళతళ విసరుచుఁ బటుమృగ
శ్రేణి భంజింప వీక్షింతు మనియు

తే. గీ. గాదె యివ్వేళ మృగయావినోద మొదవె
నంచు దేవరయానతి ననుగమింప
భీకరాటోపవేళఁ బరాకు దగునె
దివ్యచిత్తమ్మునకు ధరిత్రీలలామ. 136

కం. అనవుడు వైక్లబ్యము నె
క్కొను మనమొకభంగిఁ జేసికొని యల్లన వాం
చినమొగ మెగయింపుచు ని
ట్లను సచివాగ్రణులఁ జూచి యవనీశుఁ డొగిన్. 137

చం. వినుఁ డెఱిఁగింతు మీ కిచటివృత్తము వంచనమైఁ దొలంగి వ
త్తునె! నయకోవిదుల్ హితతతుల్ మిముఁ బాయఁదలంతునయ్య! దై
వనియతి నయ్యె నింతయు నవారణ నొక్కకురంగి పాఱుదెం
చిన నలయించి దాని వడిఁ జేకొనువేడ్క జనింప నొయ్యనన్. 138

సీ. కేడించి హాయము క్రొవ్వాడిమై నడరింప
మదమరి కిసరించు మంత్రులార!
ఇది యసాధ్యంబంచు నేఁదలంపఁగ నది
దాపై మెలంగు ప్రధానులార!
ఒగి గుఱాలునఁ దురంగోత్తమం బెగువంగ
జౌకళింపుచుఁ బాఱు సచివులార!
మది నేమరించి పట్టెదనంచుఁ జూచిన
మది బెగ్గడిల్లు నమాత్యులార!

ఆ. వె. పొదువ నలవిగాదు పొలియింపఁ దమిలేదు
మగిడి విడిచిపోవ మనసురాదు
అకట యేమిచెప్ప నాలేటిఁ గైకొను
నాసఁజేసి వెంట నరుగునపుడు. 139

కం. అంత నది యలసి యేత
త్ప్రాంతంబునఁ బడిన దానిబడలిక గని మ
త్స్వాంతమునఁ గృపజనింపఁగ
నెంతయు శైత్యోపచార మేఁ జేయంగన్. 140

కం. అది యంత మనుజభాషల
ముదవొదవఁగ నన్నుఁ జూచి భూనాయక! నీ
మది నేల వగవఁ జూచెద
విది రాజోచితవిహార మిూ వెఱుఁగవొకో. 141

వ. అని రాజధర్మానుగుణసంభాషణమ్ముల నాకుంబ్రియమ్ము నెరపి వెండియు. 142

సీ. తన పూర్వభవమున ధర్మజ్ఞుఁడన నొప్పు
భూసురోత్తమునకుఁ బుత్రిననియె
తన నాథుఁడగు చంద్రకుని తల్లిచండిక
శ్రమ నోంచెఁ గోటరికమున ననియె
దన మృదూక్తుల నాయమను మంచిసేయంగఁ
దలఁచిన పగ సాల బలసె ననియె